

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎన్నికల అధికారులు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆర్మూర్, నవంబర్17: నియోజకవర్గ పరిధిలోని మిర్ధాపల్లి, దేగాం, ఆలూర్, కల్లెడి గ్రామాల్లో ఎన్నికల అధికారి (ఐఏఎస్) సుబ్రా చక్రవర్తి శుక్రవారం పర్యటించారు. గ్రామాల్లో బీఎల్‌వోలు ఓటర్లకు ఎన్నికల స్లిప్‌లను పంపిణీ చేస్తున్న తీరును ఆయన పర్యవేక్షించారు. మరో నాలుగు రోజుల్లో స్లిప్‌ల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఆలూర్, కల్లెడి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వాటిలో సౌకర్యాలపై సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ నరేశ్, ఎంఆర్ఐ రఫీక్, జూనియర్ అసిస్టెంట్ స్వాతి, బీఎల్‌వోలు ఉన్నారు.

# మరింత అభివృద్ధి కోసం మళ్లీ దీవించండి

- ప్రజా ఆశీర్వాద సభల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

మాక్లూర్, నవంబర్ 17: నియోజకవర్గంలో కేసీఆర్ సర్కార్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, మరింత అభివృద్ధి కోసం మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. మండలంలోని చిన్నాపూర్, గొట్టుముక్కుల గ్రామాల్లో శుక్రవారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. మొదట జీవన్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని, తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఆయనకు రెండు గ్రామాల్లో మహిళలు మంగళహారతులు, యువకులు బైక్ ర్యాలీలతో ఘనస్వాగతం పలికారు. జై జీవనన్న.. జై కేసీఆర్ అంటూ నినాదాలతో రెండు గ్రామాలు దద్దరిల్లాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామ ప్రగతి నివేదికలను ప్రజల ముందుంచారు. కాంగ్రెస్, బీజేపీలది అవినీతి పాలన అని, ఆర్మూర్ గడ్డపై ఆ పార్టీలకు చోటు లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఏనాడైనా ఏ గ్రామానికైనా వచ్చారా.. మంచీచెడులు తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. చిన్నాపూర్ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేశానని అన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా రూ.6 కోట్లతో నిజామాబాద్ అర్బన్ పార్కును చిన్నాపూర్‌లో నిర్మించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు పుప్పాల లక్ష్మి గంగారెడ్డి, దారం ప్రవీణ్, ఎంపీటీసీలు మంథెన సత్యనారాయణ, బేగరి సత్తెమ్మా రవి, బీఆర్ఎస్ నాయకులు మారుతి, సాయారెడ్డి, హబీబ్, లతీఫ్, ఉపసర్పంచ్ అహ్మద్, గంగారెడ్డి, శ్రీకాంత్, రవి, అశోక్, సుమన్, ఎంపీపీ ప్రభాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యం, విండో చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

**దేగాంలో ..**

ఆర్మూర్, నవంబర్17: ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి శుక్రవారం రాత్రి ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులతో కలిసి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా దేగాం గ్రామానికి చేరుకున్న జీవన్‌రెడ్డికి మహిళలు మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని జీవన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం గంగారెడ్డి, ఎంపీటీసీ అనూషా శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బియాంకా గణేశ్, ఇట్టెడి లింగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Annam Naresh Kumar S/o Annam Santhosh,** Occ:Business, R/o H.No.1-1-639, Padma Nagar, Nizamabad mortgage of the schedule referred property of **Annam Vijaya Laxmi**. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.20 forming part of Sy No.1402 of Nizamabad Shivar Mandal and District Nizamabad admeasuring 114.00 Sq.Yds or 95.31 Sq. Mtrs situated at S.R.R.Nagar Colony, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Doct No. 5689/2017 Dt.04.08.2017 SRO Nizamabad]. **AS BOUNDED BY: NORTH ::** 25'-0" wide road, **SOUTH ::** Plot No.18, **EAST ::** Kaluva, **WEST ::** Plot No.19

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:98480 94409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Karipe Ganga Kishan S/o Karipe Bojanna,** Age 41 Yrs, Occ: Business, R/o H.No.2-39, Navipet (V&M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of Karipe Gayathri. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the existing Open place bearing G.P.No.2-8/2 vide Assessment No.3367 situated at Navipet Village, Mandal Navipet, District Nizamabad, admeasuring 21'-0" X 72'-0" = 1512.00 Sq.fts equal to 168.00 Sq.Yds or say 140.46 Sq.Mtrs situated at Navipet Village and Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Navipet under the jurisdiction of Regn.Sub Dist Nizamabad rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd. Rectification Deed Doct No.9487/2023 Dt.20.10.2023 SRO Nizamabad Rural]. **AS BOUNDED BY: NORTH::** Canal Road **SOUTH::** 100'-0 wide R & B road **EAST::** Open Land of Ayyari Prasad **WEST ::** House of Rakesh

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:98480 94409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd,Nizamabad Branch-II, Dist.Nizamabad agreed to accord Loan to **Musku Saya Reddy S/o Musku Sayanna**, Aged 52 Yrs, Occ:Business, R/o H.No.1-100, Munpally (V) Jakranpally (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the RCC Roofed residential Ground and First Floor Building bearing G.P No.3-34/4/3 admeasuring total site area 373.08 Sq.Yds or 311.93 Sq.Mtrs RCC Roofed Ground Floor built up area 1494.25 Sq.Fts and RCC Roofed First Floor built up area 1103.31 Sq.fts situated at Munpally Village of Jakranpally Mandal, Nizamabad District within the limits of Gram Panchayat Munpally, under the jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No.3211/2009 Dt.12.11.2009 SRO Armoor]. **As Bounded by North ::** 28'-0" wide road **South::** House of Talari Poshanna **East::** Plot of Musku Sayanna **West ::** Plot of Musku Thirupathi Reddy

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:98480 94409



జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మచ్చర్ల గ్రామ వడ్డెర సంఘం సభ్యులు

# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

ఆర్మూర్, నవంబర్17: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఆలూర్ మండలం మచ్చర్లకు చెందిన వడ్డెర సంఘం సభ్యులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్‌కు చెందిన కాంగ్రెస్ ఆర్మూర్ మండల వైస్ ప్రెసిడెంట్ రాటం అరుణ్, ఆర్మూర్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రాకేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శంకరి నారాయణరెడ్డి వారి 50 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో ఎంత కష్టపడినా గౌరవం లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య, సుర్బిర్యాల్ సర్పంచ్ సట్లపల్లి సవితాగణేశ్, నాయకులు ఇట్టెడి మోహన్‌రెడ్డి, అశ్విన్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to **Buchamolla Ajay Goud S/o Buchammolla Narsa Goud**, Aged 26 Yrs, Occ:Business, R/o H.No.8-188/A, Srinivasa Rice Mill, Dharpally Village & Mandal, Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the Existing Tin Shed Roofed Rice Mill Open Place including Rice Mill Machinery under the name of Style of M/s Srinivasa Rice Mill, bearing G.P No.8-188/2/B, constructed on Open land being part of land comprised in Sy No.166/ అ of Dharpally Shivar situated at Dharpally (V&M), Dist:Nizamabad admeasuring total area 1027.61 Sq.Yds or 859.21 Sq.Mtrs and Tin shed Roofed Godown Plinth area 4947.00 Sq.fts within the Gram Panchayat limits of Dharpally Village, Rice Mill Electrical Service No.51450-00921 Total Area 1027.61 Sq.Yds or 859.21 Sq.Mtrs Tin Shed Roofed Rice Mill Plinth area 4947.00 Sq.fts [Subject matter of the Regd. Gift (Settlement) Deed Doct No.4649/2020 Dt.23.05.2020 SRO Nizamabad Rural]. **As bounded by North::** Property of Sri Buchamolla Narsa Goud (Donor) **South ::** Open Place of Sri Mittapally Chinna Lasmanna **East ::** 18'-0" wide road & Plot of Smt Nimmala Mamatha **West ::** 24'-0" wide road

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:98480 94409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad agreed to accord Loan to **Gunjalwar Ravi S/o Gunjalwari Bhumanna,** Aged 33 Occ:Business, R/o H.No.9-7-110, Gajulpet, Nizamabad of Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Open Plot No.190 lies in Sy Nos.577 to 587 as per G.P.L.P.No.18/1986 of Mallaram Village Shivar, Mandal and District Nizamabad, admeasuring 200.00 Sq.Yds or 167.22 Sq.Mtrs situated at Mallaram Village Shivar, Nizamabad Mandal and District, within the limits of Gram Panchayat Mallaram, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd. Sale Deed Document No. 11038/2014 Dt.02.12.2014 SRO Nizamabad]. **As bounded by:** North :: Plot No.189, **South ::** Plot Nos 191 & 192 **East ::** 30'-0" wide road, **West ::** Plot Nos.195

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:98480 94409

## మద్యం పట్టివేత

ఆర్మూర్, నవంబర్17: ఆలూర్ నుంచి దేగాం వెళ్లే రోడ్డులో శుక్రవారం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని సిద్దాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు రామేజీ విఠల్‌ను అదుపులోకి తీసుకున్నామని ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న 12.06 లీటర్ల లిక్కర్‌ను, ఆటోను సీజ్ చేసి ఆర్మూర్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ.గంగాధర్, ప్రమోద్, చైతన్య, చంద్రమౌళి, కానిస్టేబుళ్లు వికాస్ గౌడ్, సందీప్, దేవిదాస్, నరేశ్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్

# మరోసారి ఆశీర్వదించండి

ఆర్మూర్‌టౌన్, నవంబర్17: పట్టణంలోని గోల్‌బంగ్లా వద్ద ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి గురువారం రాత్రి కౌన్సిలర్ రమేశ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం గోల్‌బంగ్లా వద్ద యూత్ సభ్యులతో ముచ్చటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినితాపవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

ఆర్మూర్‌టౌన్,నవంబర్17: పట్టణంలోని ఆల్‌ఫోర్స్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించామని ఫైర్ స్టేషన్ అధికారి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే తమకు సమాచారం అందించాలని, తాము ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేస్తామని విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఆర్మూర్‌టౌన్, నవంబర్17: పట్టణంలోని సైదాబాద్ కాలనీలో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి నీలం రంగు షర్టు, నలుపు రంగు ప్యాంటు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో భద్ర పరచినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.